# మత్స్యావతారంలో దర్శనమిచ్చిన నృసింహుడు

## శేష వాహనంపై ఊరేగిన ఉగ్ర నరసింహుడు





**ప్రతిఘటన, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్**

శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారు మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఆలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీ స్వామివారిని మత్స్యావతారంలో అలంకరించి భక్తుల దర్శనార్ధం తిరువీధు లలో ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, యజ్ఞాచార్యులు, వేదపండితులు అర్చకబృందం పారాయ ణీకులు కార్యనిర్వహణాధికారి జే. భవానీశంకర్, ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహామూర్తి, ఉపకార్యనిర్వహ ణాధికారి గారు, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

**మత్స్యావతార అలంకార శేవ విశిష్టత**

శ్రీమన్నారాయణుని యొక్క విభవ అవతారములలో అత్యంత ప్రసిద్ధి చెందినది మత్స్యావతారము. ఈ అవతారము స్వామి యొక్క భక్త రక్షణ తత్పరతను మరియు సృష్టి కార్యానికి ఆటంకం కలిగించే దానవుల సంహారము బ్రహ్మాది దేవతలకు సృష్టిని నిర్వహించుటకు వేదములను అనుగ్రహించుట



మొదలగు ఎన్నో విశేషములను తెలియజేయుచున్నది. ఈ లోకములన్నీ తన సంతానం కనుక వారిని కూడా తన చల్లని చూపులతో సంరక్షించు తత్త్వం ఈ మత్స్యావతారములోని విశిష్టత.

**సాయంకాల కార్యక్రమాలు**

సాయంకాలం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాదనల అనంతరం రాత్రి శ్రీ స్వామివారిని శేష వాహన శేవలో అలంకరించి తిరుపూడ ప్రదానార్చకులు, ఉపప్రదానార్చకులు, యజ్ఞాచార్యులు, పారాయణీకులు అత్యంత వైభవముగా ఊరేగింపు వేడుక నిర్వహించారు.



**శేష వాహన సేవ ప్రత్యేకత**

భూమండలమును తన వాహనము అనగా మోయునది లేదా తీసుకువచ్చునది అని అర్థము, ఆదిశేషుడు సమస్త శిరస్సుపై మోయుట సర్వలోకాధిపతి అయిన భగవానునికి శయ్యగామారుటభగవానుడు ఈ లోకంలో నడయాడినప్పుడు పాదుకలుగా, కూర్చున్నప్పుడు ఆసనముగా, వివిధ ప్రక్రియలలో కైంకర్యములను నిర్వహించుచూ ఆదిశేషుని వాహన సేవ బ్రహ్మోత్సవ ఆదిలోనే వాహన శేవగా నిర్వహింపబడుట ఎంతో విలక్షణమై ఉన్నది.

# ముంపు సమస్యను పరిష్కరించండి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాన్ రెడ్డి అధికారులకు ఆదేశం

**ప్రతిఘటన , మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య** ఎస్ ఎన్ డి పి నాలా అభివృద్ధి పనులను పూర్తి చేసి ముంపు సమస్యలు రాకుండా, పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తి చేయించాలని, ముఖ్యంగా జల్పల్లి లో వాటర్ ట్యాంక్ లను ప్రారంభించి నీటి సమస్యలను అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బడంగ్పేట్ సర్కిల్లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ , పలు విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బడంగ్పేట్--మీర్పేట్ పరిధిలో టెండర్ అయినవి, టెండర్ కానివి, అత్యవసర అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి మాట్లాడుతూ నిధులు మంజూరై పెండింగ్లో ఉన్న ఎస్ ఎన్ డి పి నాలా పనులను వచ్చే రెండు నెలల్లో (వేసవికాలంలోనే) పూర్తి చేయాలని, వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు అన్ని నాలా పనులు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిధులు మంజూరై పనులు ప్రారంభం కాని ఎస్ ఎన్ డిపి నాలాలు సుమా ప్యారడైజ్ నుండి సిఎంఆర్ గార్డెన్స్, ఎంసీఆర్ కాలనీ నుండి సీతా మెడోస్ , నవయుగ కాలనీ నుండి సాయి కృష్ణ కాలనీ, ఎర్ర కుంట నుండి స్వేచ్ఛ నివాస్, చిత్తం బాయి నుండి మీర్పేట్ చెరువు, సున్నం చెరువు నుండి మాసబ్ చెరువు, సుధమ అనుకుంట నుండి బాలాపూర్ పెద్ద చెరువు, బాలాపూర్ పెద్ద చెరువు నుండి కొత్త మానుకుంట , భురంఖాన్ చెరువు నుండి బాలాపూర్ పెద్ద చెరువు, పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ నుండి వెంకటేశ్వర కాలనీ, మంత్రాల చెరువు నుండి చందన



చెరువుల వరకు పై పనులన్నింటిని తక్షణమే ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. , అన్ని పనులను తక్షణమే ప్రారంభించాల్సిందిగా సూచించారు. ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఎక్కడా తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం మంచినీటి సరఫరా అందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణం పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోని వాటర్ ట్యాంకుల కారణంగా నీటి ఎద్దడి నెలకొందని, తక్షణమే వాటర్ ట్యాంకులను ప్రారంభించి ప్రజలకు మంచినీటిని అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ డిప్యూటీ కమిషనర్ సరస్వతి, అధికారులు కిష్టప్ప, వరలక్ష్మి, ఎస్ ఎన్ డిపి డి ఈ. అంజుమ్ సుల్తానా, డీ వెంకన్న, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సగర చక్రవర్తి శ్రీ.శ్రీ.శ్రీ భగీరథ విగ్రహ భూమి పూజ

**ప్రతిఘటన, నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో రిపోర్టర్ విజయ్ కాంత్**





బిజినపల్లి మండల కేంద్రం లో జడ్చర్ల బైపాస్ రోడ్ విగ్రహాల కూడలిలో సగర చక్రవర్తి శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి విగ్రహ స్థాపన కు భూమి పూజ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సగర సంఘం జిల్లా అధ్యక్షులు పోతుల గట్టు శ్రీనివాసులు సాగర్ రావడం హాజరై భగీరథ చిత్ర పటానికి పూల మాల వేసి భూమి పూజ నిర్వహించి, కొబ్బరి కాయ కొట్టడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమం సగర సంఘం మండల అధ్యక్షులు దేశెట్టి రాజేష్ సాగర్, శసాని సంతోష్ సాగర్, వేముల సత్యశీలసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమం లో సాగర కులస్తులు శేఖర్ సాగర్, శసాని శ్రీధర్ సాగర్, అతినారపు సైదన్న సాగర్, సుదర్శన్ సాగర్, క్యాసని శాంతయ్య సాగర్, కొమ్ముల చిన్ననిరంజన్ సాగర్, భీమ్ రావు సాగర్, బీసీ సంఘాల నాయకులు ఊర్కొండ రఘుబాబు, నరేందర్ గౌడ్, జజాల ఆంజనేయులు, గంగనమోని శివ, లక్షుమయ్య సాగర్, బాలునాయక్, జంగయ్య, మాసయ్య, శివ పాల్గొన్నారు.

## మలిదశ పోరాట యోధుడు యాదయ్య



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య** తెలంగాణ సాకారం కోసం అమరుడైన సిరిపురం యాదయ్య తెలంగాణ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిలో నిలిచిపోతాడని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కొనియాడారు. సిరిపురం యాదయ్య వర్ధంతి సందర్భంగా యాదయ్య చిత్రపటానికి మహేశ్వరం మండల కేంద్రంలో ఆయనతో పాటు కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ త్యాగం చేస్తే... అధికార భోగం అనుభవించింది బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కుటుంబం సరిగ్గా 16ఏళ్ల క్రితం మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సిరిపురం యాదయ్య ఆత్మబలిదానం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. తెలంగాణ బిల్లుకు పార్లమెంట్ లో ఆమోదం, పార్లమెంట్ లో.. కాంగ్రెస్ హయాంలో... సోనియాగాంధీ నాయకత్వంలో... తెలంగాణ బిల్లుకు ఆమోదం లభించిన రోజు ఫిబ్రవరి 20 అని గుర్తు చేసుకున్నారు. లోక్ సభలో ఫిబ్రవరి 18, రాజ్యసభ ఫిబ్రవరి 20న బిల్లుకు ఆమోదం తెలిపాయని లక్ష్మారెడ్డి చెప్పారు. విపక్షాలు, ఆంధ్ర ఎంపీలు వ్యతిరేకించినా.. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమరుల కుటుంబాలకు, తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటుందని కే ఎల్ ఆర్ తెలిపారు.

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

ఇఫ్తార్ ఆత్మీయత, సోదరభావం ,మత సామరస్యానికి అద్దం పడుతుంది



**ప్రతిఘటన , మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య**

ఇఫ్తార్ విందులు ఆత్మీయత, సోదరభావం, మత సామరస్యానికి అద్దం పడుతుందని బీజేపీ మైనారిటీ మోర్చా సీనియర్ నాయకుడు ఎండీ నయీమ్ అడ్వకేట్ అన్నారు. శుక్రవారం జల్పల్లి డివిజన్ పరిధిలోని మామిడిపల్లి మొహమ్మదియా మస్జీద్ లో జరిగిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్షను సాయంత్రం విరమించే సమయం మత సామరస్యానికి అద్దం పడుతుందన్నారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ధనవంతులు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసి నిరుపేదలను ఆహ్వానించాలని కోరారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఆర్టీసీ డ్రైవర్ కైసర్ భాయ్ అభినందనీయుడన్నారు. మరి కొందరు ముందుకు వచ్చి ఇఫ్తార్ విందులు పేదలకు దానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అలీ తుర్కీ, ముబీన్, అజీమ్, నయీం, అబ్దుల్లా, మస్జిద్ పెద్దలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మాజీ హోంమంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య** ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఎప్పటికప్పుడు ప్రభుత్వ మోసాలను ఎండగట్టాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించి, రాబోయే రోజుల్లో గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా తీర్చిదిద్దాలని నాయకులను కోరారు. భవిష్యత్తులో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని పార్టీ బలోపేతం కోసం అందరూ కృషి చేయాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమానికి చేసిన , సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి , నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి , కందుకూరు మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ , మాజీ పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ , డీసీసీబీ మాజీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ , నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ప్రస్తుత సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కణకణ మండే అగ్గిని ముద్దాడిన యోధుడు యాదయ్య

తెలంగాణ రాష్ట్రం కోసం వీర మరణం పొందిన యోధుడు

మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య** కణ కణ మండే అగ్గిని ముద్దాడుతూ జై తెలంగాణ, జై జై తెలంగాణ నినాదాలతో వీరమరణం పొందిన సిరిపురం యాదయ్య అని, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుడు సిరిపురం యాదయ్య మరణం వెలకట్టలేనిదని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఇయ్యాల ఆ అమరుడి వర్ధంతి సందర్భంగా అమరుడు యాదయ్య యాదిలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లా డుతూ మనం స్వరాష్ట్రంలో సగర్వంగా ఊపిరి పీల్చుకుంటున్నామంటే అది ముమ్మాటికీ.. చావునోట్లె తలపెట్టి ప్రాణాలర్పించిన సిరిపురం యాదయ్య లాంటి ఎందరో అమరుల త్యాగ ఫలితం అన్నారు. యావత్తు తెలంగాణ ప్రజల శ్వాస అంతేకాదు.. అస్తిత్వం, ఆరాటం, పోరాటం, ఆత్మగౌరవం, చైతన్యం, భావోద్వేగం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన త్యాగధనులకు వేల వేల వందనాలు.. అరవై ఏండ్ల తెలంగాణ అస్తిత్వ ఉద్యమాల్లో వారి పోరాటం, అమరం, అజరామరం.. వారి త్యాగం, వారి త్యాగ స్ఫూర్తి నిరూపమానం అన్నారు. జీవితాన్ని త్యాగం చేయడమంటే మాటలు కాదు. ఏండ్ల తెలంగాణ కలను నిజం చేయడం కోసం వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యజించారని అందులో ఒకరైన అమరుడు సిరిపురం యాదయ్యకు ఆత్మ శాంతి కలగాలని కోరుకున్నారు.

## కర్రీ గుట్టలో తక్షణమే కూనీబింగ్ నిలిపి వేయాలి

**హైదరాబాద్ :** కర్రీ గుట్టలో క్యూబింగ్ చర్యలు తక్షణమే నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వ న్నీ సీపీఐ (ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు.మావోయిస్టులు చర్చలకు వచ్చేందుకు మార్గం సుగమం చేయాలని కోరారు ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు మావోయిస్టులు సైతం జనజీవన స్రవంతిలో ప్రభుత్వం పిలుస్తూ మరోవైపు సాయుధ బలగాలతో క్యూబింగ్ నిలిపి వేయకుండా ఎన్కౌంటర్ లకు పాల్పడడం అంటే బీజేపీ ప్రభుత్వం ద్వంద నీతిని పాటిస్తుంది,అడవిలో లక్షల కోట్ల రూపాయల ఖనిజ సంపద కోసం, మహారాష్ట్ర,చెట్టిస్గడ్,జార్కండ్, లో లక్షలాది చెట్లు నరికి వేయటం నిలిపి వేయాలని సూచించారు,ఒక దగ్గర చెట్టును తొలించాలంటే మరో ప్రాంతంలో కొత్త మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని గ్రీన్ ట్రై బ్యూ నల్ తీర్పును అడ్డం పెట్టుకొని ఈ చేర్యాల కు పాల్పడడం పై మండి పడ్డారు,అడివిలో ప్రకృతి సహజంగా పెరిగిన చెట్లను కొట్టేసి, వేరే ప్రాంతంలో ఈ న్నీ చెట్లు పెంచడం సాధ్యమా అని ప్రశ్నించారు, కార్పొరేట్ కంపెనీలకు ఖనిజ సంపద ను అప్పగించడం కోసం బీజేపీ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటుందని

